# బుర్ర రాములు

# తొవ్వకోసం

రాత్రి 9 గంటలు దాటింది. బుర్నపల్లి మెల్లిగా నిద్రలోకి జారుకుంటుంది. వెంకట్రావుపల్లి గ్రామ పంచాయితీలో బూర్నపల్లి శివారు గ్రామంగా వుండేది. ప్రస్తుతం రెండు గ్రామ పంచాయితీలుగా ఏర్పడ్డాయి. బూర్నపల్లి సర్పంచ్ గట్టయ్య ఖరవైరోజుల్లో చేతికొచ్చే వరిపంట గురించి భార్యతో కల్సి ఆలోచిస్తున్నాడు. ఆ భూమికొని పొలంగా మార్చినప్పటి నుంచి జరిగిన ఘటనలతో పాటు చేసిన ఖర్చును నెమరువేసుకుంటున్నాడు. భారమైన నిట్టూర్పుతో ప్రక్కకు తిరిగిన భర్తను చూసి ఎల్లమ్మ మనసులో తెలియరాని గుబులు పుట్టింది.

"ఏమయ్యా ఆ తొవ్వ గురించి మనం గింత మొండిగ వుండకుంటనేన మంచిగుండేదేమో...!" అన్నది పాలోచనగా



చూడండి కామ్రేడ్స్ మనం మర్యాదగా చెప్పినం. పార్టీ పద్ధతుల్లో నచ్చ చెప్పినం. హెచ్చరిక చేసినం. ఐనా గట్టయ్య చాలా మొండిగా వున్నాడు. రెండు నెలల క్రితం మన పార్టీ ప్రజాకోర్టు పెట్టి చేసిన తీర్మాణంను ఖాతరు చేయలేదు. ఈ పొట్టి లాగూలోల్లతోని ఏమవుతది. నాకు పొడుగు లాగూలోల్లు వున్నారని గట్టయ్య మనల్ని రెచ్చగొడ్తున్నాడు. పాత తొవ్వని దున్ని పొలంచేసి మనల్ని ఇంకా రెచ్చగొట్టిండు. ఇదంతా జనధ్వని నక్సలైటు పార్టీ సూరన్న దళం బలం చూసుకొని చేస్తున్న సంగతని మనకు తెల్సిందే. ప్రజల తొవ్వను పొలంగా చేసుకొన్న గట్టయ్యను సమర్థిస్తూ సూరన్నదళం ప్రజా వ్యతిరేకంగా నిలిచింది. ఐనా న్యాయం మనవైపే వున్నది. మన తొవ్వను దున్ని పొలంగా మార్చిన గట్టయ్యకు బుద్ధి చెప్పడానికి ఆ పొలాన్ని ఎడ్లబండ్లతో తొక్కిరావాలి. ప్రజాకోర్టు తీర్పును ఖాతరు చేయని వారికి ఇలాగే బుద్ధి చెప్పాలి.

"యెహె... నీకేందే, నీకేమెరుక... శొర్మనుకొని వుండు అన్నలు అంతా చూసుకుంటారు..." అంటూ గట్టయ్య మొండిధైర్యంతో కూడిన అసహనం వెళ్ళగక్కాడు.

"నేను చెప్పింది ఎవ్వడైనా మనసున బెట్టిండా?... ఆయనేందో ఆయన రాజకీయాలేందో" నని లోలోపలే అనుకొని నిట్టూర్చి దీపం తీసి పడుకున్నది ఎల్లమ్మ.

బూర్నపల్లి నిద్రలోకి జారుకుంటున్నా వెంకట్రావుపల్లి హడావిడిగా వుంది. ఎడ్లబండ్లు ఒక్కొక్కటే వచ్చి ఊరి మొదట్లో రెండు గ్రామాలు విడిపడే దారి దగ్గర చేరుకుంటున్నాయి. ఆ వూరి సర్పంచ్ రామయ్య తన అనుచరులకు పనులేవో పురమాయిస్తూ హడావిడి చేస్తున్నాడు. అప్పటికే పది బండ్లు చేరినాయి. ఇంకా పది బండ్లు రావాలి. ఎందుకు ఆలస్యం అవుతందో అర్థం కావడం లేదు. ఊళ్ళోఓ నుంచి వచ్చిన మల్లయ్య "కాపోల్ల వాడనుంచి ఐదు బండ్లు, రెడ్లవాడని రెండు బయిలెల్లినయి. గౌండ్లోల్ల మూడు బండ్లు యిప్పడే కడ్తాండ్లు" అని తను ఎదురుచూస్తున్న సమాచారం చెప్పాడు.

"హమ్మయ్య... మరి గింత ఆలస్య మెందుకు?" అని

"ఆ ఇగో నువ్విక్కడే వుండు. నేను గిందాకపోయి వత్తా" అని మల్లయ్యకు చెప్పి చకచకా చీకట్లోకి వెళ్ళాడు రామయ్య.

పది నిమిషాలు గడిచేసరికి రావలసిన బండ్లన్నీ వచ్చాయి. వచ్చిన బండ్లన్నీ వరుసగా నిలబెట్టి వుంచి అందరూ మల్లయ్య దగ్గరకు వచ్చి మాట్లాడుతున్నారు. ఐదు నిమిషాల తర్వాత రామయ్య వచ్చాడు. అతని వెనకాలే పదిమంది వచ్చారు. వాళ్ళలో కొందరు తుపాకులు పట్టుకొని వున్నారు. కాకి నిక్కరు, కాకి షర్టు వేసుకుని తలకు రుమాలు చుట్టుకొని వున్నారు. వాళ్ళను చూడగానే అక్కడున్న వాళ్లంతా "నమస్తె అన్న" అని కొందరు "రెడ్ శాల్యూట్" అని కొందరు ఒక్కసారే అన్నారు. "ఆ...ఆ.. రెడ్ శాల్యూట్" అని ప్రతిగా దళ నాయకుడు వెంకన్న గాలిలోకి బిగి పిడికిలి ఎత్తి పలికాడు. మళ్ళీ తనే "ఆ ... కామ్రేడ్స్ అందరూ వచ్చినట్లే కధా?" అని ప్రశ్నించాడు. వెంటనే మల్లలయ్య "ఆ వచ్చిండ్లన్నా" అని జవాబిచ్చాడు.

అందరూ ఇటురండి అని దూరంగా వున్న వాళ్ళను చేతితో సైగ చేస్తూ పిలిచాడు. బండ్లు కట్టుకొచ్చిన యిరవై మందితో పాటు ఇంకొక ముప్పై మంది దాక వున్న యువకులందరూ ఒక్క దగ్గరకు చేరారు. వాళ్ళందరిని చూస్తూ


"చూడండి కామ్రేడ్స్ మనం మర్యాదగా చెప్పినం, పార్టీ పద్దతుల్లో నచ్చ చెప్పినం. హెచ్చరిక చేసినమ్, ఐనా గట్టయ్య చాలా మొండిగా వున్నాడు. రెండు నెలల క్రితం మన పార్టీ ప్రజా కోర్టు పెట్టి చేసిన తీర్మానంను ఖాతరు చేయలేదు. ఈ పొట్టిలాగులోల్లతోని ఏమవుతది. నాకు పొడుగులాగులోల్లు వున్నారని గట్టయ్య మనల్ని రెచ్చగొడ్తున్నాడు. పాత తొవ్వను దున్ని పొలం చేసి మనల్ని ఇంకా

16.8.96 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

## పెద్ద కథ

# మొదటి వారం

రెచ్చగొట్టిండు. ఇదంతా జనధ్వని నక్సలైటు పార్టీ సూరన్న దళం బలం చూసుకొని చేస్తున్న సంగతని మనకు తెల్సిందే. ప్రజల తొవ్వను పొలంగా చేసుకొన్న గట్టయ్యను సమర్ధిస్తూ సూరన్న దళం ప్రజా వ్యతిరేకంగా నిలిచింది. ఐనా న్యాయం మనవైపే వున్నది. మన తొవ్వను దున్ని పొలంగా మార్చిన గట్టయ్యకు బుద్ధి చెప్పడానికి ఆ పొలాన్ని ఎడ్లబండ్లతో తొక్కిరావాలి. ప్రజా కోర్టు తీర్పును ఖాతరు చేయని వారికి ఇలాగే బుద్ధి చెప్పాలి" అని ఆజ్ఞ జారీ చేశాడు. ఆ చీకట్లో వెంకన్న ఆజ్ఞను విన్నవాళ్ళు ఏమాలోచిస్తున్నారో చెప్పడం కష్టం. అందరూ ఎవరిబండ్ల దగ్గరకు వాళ్ళు వెళ్ళారు. పగ్గం పట్టుకొని నడవడానికి సిద్ధంగా నిలబడ్డారు. ముందు దళం, దళ నాయకునితో గ్రామ సర్పంచ్ రామయ్య ఏదో



మాట్లాడుతూ నడవగా ఎడ్లబండ్లు ఒకదాని వెనుక ఒకటి మెల్లగా కదిలినాయి. వీటి వెనకాల 30 మంది యువకులు కర్రలు పట్టుకొని నడుస్తున్నారు. ఉళ్ళో నుండి కాకుండా ఊరిపక్కగా వున్న కొండ అంచునుండి గట్టయ్య పొలం కాడికి చేరింది దళం. ధాని వెనకాలే వచ్చిన బండ్లు, యువకులు వెంకన్న సూచనలు వింటున్నారు. కప్పల బెకబెకల శబ్దంతో దూరంగా వున్న వాళ్ళు వెంకన్న చెప్పే దానిని వినడం కష్టమని పించడంతో కొద్దిగా తోసుకుంటూ ముందుకు వచ్చారు.

"కామ్రేడ్స్... ఇగో మీరు గత ఇరవై ఏండ్లుగా నడిచచిన తొవ్వ ఇదే. ఇటు పక్క.. ఇగో ఇక్కడున్నదే సూరన్నదళం వేసిన బాట. మనం ఇప్పుడు ఈ రెండు తొవ్వల మధ్యన వున్న పొలాన్ని తొక్కాలి. నడవండి!' అని ఆదేశించడంతో ఒకొక్క బండి పొలంలోకి దిగినవి. కొద్దిరోజుల్లో ధాన్యంగా మారే ఆ వరి పొలాన్ని కసిగా రామయ్య అతని అనుచరులు తొక్కుతున్నారు. ఆ రాత్రి వేసుకున్న గట్టయ్య అంచవాలన్నీ బండ్ల గారెల కింద నలిగిపోతున్నాయి. రెండుసార్లు ఇటు నుండి అటు అటు నుండి ఇటు తొక్కించిన తర్వాత ఆపమని చెప్పాడు. ప్రజా ప్రతిధ్వని నక్సలైట్ పార్టీ దళ నాయకుడు వెంకన్న.

బండ్లన్నీ వచ్చిన బాటలో వెనక్కి పోయినవి. వెంకన్న దళం మాత్రం బూర్కపల్లికి వెళ్ళింది. గట్టయ్యను నిద్రలేపింది. అర్థరాత్రి. అప్పటివరకు నిద్రరావడానికి అటు ఇటు పొర్లి నిద్రలోకి జారిన గట్టయ్య, ఎల్లమ్మలు ఉలిక్కిపడి లేచారు. తలుపు శబ్దం ఆగకుండా వినబడుతుంది.

'ఎవరూ..? ఎవరూ?' అని గాబరాగా పిలుస్తూనే తలుపు తీశాడు గట్టయ్య. ఎదురుగా నిలబడి వున్న వెంకన్నను చూసి నీళ్ళు నమిలాడు. 'గట్టయ్య నీకు మర్యాదాగా చెబితే వినబడలేదు. పొట్టి లాగూలోళ్ళు ఏమి చేస్తారు? అని కూశావు. ఇగో చూడు ప్రజలకోసం మేము ఏమైనా చేస్తాం. పో.. నీ పొలం ఎట్లా వుందో చూస్కోపో! సూరన్న బలం చూసుకుని నీవేమి చేసినా చెల్లదని ధీమాగా వున్నావు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని పాత జాగనే తొవ్వకోసం ఇడ్సిపెట్టకుంటే ప్రజల కోపంలో మాడి మసైతవు" అని చెప్పదలుచుకున్నది చెప్పినట్టుగా భావించి 'ఇక నడవండి' అని తన సభ్యులతో వెనక్కి నడిచాడు. ఈ మాటలన్నీ విన్న ఎల్లమ్మ ఏడువు అందుకుంది.

"నీకు చెబితే ఇనకపోతివి. నాయ్యో, అయ్యో మన రెక్కల కష్టం కాట్లె కలిసె అయ్యా, ఇప్పుడు పంట నాశనం చేసిండ్లు.. అంటే పానం తీసినట్టే కదా" అని ఏడుస్తూ అగంగా తలుపు వేసింది. ఇదేమీ పట్టించుకోక బాధ, కోపం, కసితో అటు ఇటు తిరిగి తలుపుతీసుకుని పొలంవైపు పరుగుతీశాడు. గట్టయ్యతో తన బతుకుని తలపోసుకుంటూ అతని వెనకాలె ఏడుస్తూ ఎల్లమ్మ వెంబడించింది.

"ఎవ్వడిన్నడు నామాట. ఎవ్వడైనా పట్టించుకున్నాడా? పెండ్లైనప్పటినుంచీ గింతేనాయె! పెండ్లేంది పెండ్లికాక ముందు కూడా గిదే బుద్ధాయె!!" అయ్య తాటి మీద నుండి పడి సచ్చినంక జీతానికి కుదిరిండు. ఈ ఊరోడు కాదు ఎలిశాల నుండి అచ్చిండు. అప్పటికే ఊళ్ళో ఇంకెవరికో తాళ్లెక్కుతాండు. అయ్య సచ్చిపోయినంక జీతానికి కుదిరిండు. జీతానికి కుదిరినంక వాళ్ళు వీళ్ళు కలిసి యాడాది తిరక్కముందే పెండ్లి జేత్తే మంచిదని నా ప్రాణానికి ముడేసిండ్లు.. గప్పటినుండి గోస పెడ్తాండె. అవ్వ ఎన్నిసార్లు చెప్పినా మందితాళ్ళు ఎక్కె! గా నారాయణరెడ్డి దొరతోని సోపతి వద్దు అంటే పట్టించుకోక పాయె. ఆ దొరకు గౌడ కులం పెద్దమనిషి రామయ్యకు పడదాయె. ఆ దొరతోని తిరిగితే పెద్దమనిషికి కంటాయె.. ఇగ అప్పటినుండి రామయ్యతోటి పంచాయతీ తెగదాయె!".. 'అబ్బా ' బాటలో పోటురాయి తగిలి మూలిగింది ఎల్లమ్మ.

'ఏడి చీకట్ల కనబడ్తలేదు కదా. ముండకొడుకు ఎటు పాయె' గట్టయ్యను తిట్టింది. 'ఈ ముండాకొడుకు గా నారాయణరెడ్డి దొర నచ్చినంక నన్న బుద్ధిగా వుంటాడనుకుంటే వుండకపోయే. బూర్నపల్లి గౌండ్లోల్లకు వేరే సంఘం పెట్టిండు. దానికి ఆఫీసుల చుట్టు తిరగడానికి చిట్యాలల పాత నుట్టపోనితోని సోపతి చేసి... గాయనకు రామయ్యకు కూడా పడదట!... ఎవ్వడు నూసినా రామయ్యకు ఎతిరేక మున్నోనితోటి కలిసి తిరిగి.. గంతెందుకు యన్నోడు ఓట్లల్ల నిలబడినపుడు రామయ్య సర్పంచిగా నిలబడితే యెతిరేకం చేసి... గప్పుడు నేనెంత మొత్తుకున్నా.. ఇన్పించుకోక పాయె.. పదేనేండ్ల సంసారంలో కూడా బెట్టిందాంట్ల నుండి భూమి కొంటనన్నడు కానీ నాకు తులమెత్తు బంగారం పెట్టి చిన్న 'నగ'న్నా చేయించక పాయె. అయితే మాయె. నగలు చేయించున్నా మాయె. గొడవలద్దు.. కుల పెద్దమనిషితోటి పంచాయతొద్దు అంటే పట్టించుకున్నాడా! "ఛీ..ఛీ".. జాలాట్ల కాలు పడ్డది. 'ఈ ఇండ్లోల్ల జాలారంతా బాటమీదకే రాబట్టె' అని కాలు తీసి పొడిగా వున్న కాడ రాకింది...



'వద్దయ్య కాలుజారితే కష్టమయ్యా! అని నెత్తిన నోరుపెట్టుకుని మొత్తుకున్నా యినలేదాయె. మనకు పేచీకోరు భూమి వద్దన్నా ఇనక యెంపేడు దొరభూమి ఆరెకరాలు కొన్నాడా! కొని మూడేండ్లు పడావు పెట్టిండా! మల్లయేదో బ్యాంకుల అప్పులు తీసుకొచ్చి బోరింగు ఏసిండా! ఏసి మరి ఇన్నేండ్లు ఊరోళ్ళు నడిచిన తొవ్వను దున్ని పొలం చేసిండా! ఇదంతా ఏదో కొంపముంచుకొత్తదని మొత్తుకున్నా... మల్ల మొన్న వద్దంటే వినకుండా సర్పంచిగా నిలబడె. పొడుగులాగు అన్నలొచ్చినపుడు బువ్వ పెట్టి సప్పుడు చేయకుండా వుండక వాళ్ళకు తొవ్వ సంగతి చెప్పి గింతదాకా తీసుకొచ్చే... ఇప్పుడు ప్రాణం మీదకొచ్చే".

(సశేషం)